

2లో..

## ఘనంగా స్వామి వివేకానంద, పిజెఆర్ జయంతి వేడుకలు

- ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ
- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ బండి రమేష్


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 13, జనవరి 2024 పేజీలు: 04


# సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-జనవరి12:

**పాలకుర్తి శాసన సభ్యురాలు** మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డికుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, వారు ముఖ్యమంత్రి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వారితో అనేక అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి కీలకమైన అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా, శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక, సంక్రాంతి పండుగను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకువచ్చాయని ప్రశంసించారు. ముఖ్యమంత్రితో సమావేశం సందర్భంగా వారు పలు అభివృద్ధి సమస్యలను ప్రధానంగా ప్రస్తావించి, వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి మద్దతు తీసుకున్నారు.



# సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పర్వదినం

- కుల మతాలకతీతంగా పోటీలు నిర్వహించడం అభినందనీయం
- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్ :

సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగను ప్రజలు జరుపుకుంటారని, సరదాల సంక్రాంతిగా కూడా ఈ పండుగను భావిస్తారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను మిగతా 2లో..

# వనపర్తిలో ఘనంగా వివేకానంద జయంతి

2వ పేజీలో..





## సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక

# సంక్రాంతి పర్వదినం

(మొదటిపేజీ తరువాయి..)




నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నివాసం ఉంటున్న మహిళలు ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శిరీష, రెండవ బహుమతి కృప, మూడవ బహుమతి జ్ఞానేశ్వరిలకు అందజే శారు. వీరితోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక మహిళకు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అనంతరం జమీర్ (జమ్ము) అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రపంచవ్యాప్తంగా పెద్ద పండుగల జరుపుకుంటారని, పొలాల నుంచి కొత్త ధాన్యం ఇంటికి చేరుకోవడంతో రైతులు ఆనందంగా ఉంటారని చెప్పారు. ప్రకృతిని పూజించడంతోపాటు పశువులను కూడా పూజిస్తారని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రకరకాల ముగ్గులు వేసుకుంటారని, గాలిపటాలు, గొబ్బిళ్ళు, హరిదాసులతో సందడిగా మారుతుందని ఆయన వివరించారు. ఐకమత్యంగా ఉండేందుకు కుల మతాలకతీతంగా ముగ్గులు పోటీలు ఈ కాలనీలో నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. సీనియర్ నేత సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కుల మతాలకతీ తంగా ప్రతి పండుగను కలిసి చేసుకోవాల ని, ఐక్యమత్యంగా ఉంటేనే మనకు సగం బ లం అని చెప్పారు. కలిసికట్టుగా ఉండి సమ స్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. డ బుల్ బెడ్రూం కాలనీ పేరును ఆదర్శ్ నగర్ కాలనీగా మార్చాలని కోరారు. జమీర్ మాట్లాడుతూ కాలనీలో నిర్వహించే ప్రతి కార్యక్రమం లో అందరూ భాగస్వామ్యం కావాలని, అం దరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండేందు కే ఇటువంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతుల కోసం సహకరించిన దాతలకు కాలనీవాసుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, బలరాం వెంకటేష్, జర్నలిస్ట్ నిరంజన్, గన్నోజు రవికుమార్ చారి, విష్ణుసాగర్, సురేందర్ బాబు, అన్వర్, సాయిలీల, ఖాజా అజ్జు, మోనాచారి, గోపాలకృష్ణ, నరేందర్, వినోద్ చారి, న్యాయ నిర్ణేతలుగా ఏ.లక్ష్మి, బుచ్చమ్మ, సునీత, నారాయణమ్మ, కవిత, రేణుక, శ్యామల తదితరులు పాల్గొన్నారు.





## లక్ష డప్పులు వేల గొంతులకు

# దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణ మద్దతు

- అన్నదమ్ముల వలె ఎవరి వాటా వారు పంచుకుందాం
- ఎస్సీలంటే కేవలం మాదిగ, మాలలు మాత్రమే కాదు, ఎస్సీలంటే 59 కులాలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-జనవరి 12:**

ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును, ప్రతి ఒక్కరు స్వాగతించాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ లు తెలిపారు. లక్ష డప్పులు వేల గొంతుకల సమావేశానికి దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తుందని ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు బోయిన్ పల్లిలోని ఏర్పాటు చేసిన సమావేశానికి, ముఖ్య అతిథిగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర సీనియర్ జర్నలిస్ట్ వార్త రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీలంటే కేవలం మాదిగ, మాలలు మాత్రమే కాదు అని, ఎస్సీలంటే 59 కులాలు అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎవరి వాటా వారు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు-వేల గొంతుకల కార్యక్రమానికి దళిత జర్నలిస్టు ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తుందని, ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిలు సాగర్, రఘురాజు, కార్యవర్గ సభ్యులు మూర్తి, జగదీశ్వర్ పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత

# స్వామి వివేకానంద

- బిజెపి ఉప్పల్ నియోజకవర్గ నాయకుడు కాటిపల్లి రవీందర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**

దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద ను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని, కుల, మత, జాతి, లింగ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని, "లేవండి.. మేల్కొండి.. గమ్యం చేరేవరకు విశ్రమించకండి. వంటి స్వామి వివేకానంద సూక్తులు ఎంతోమంది యువతకు స్ఫూర్తినిచ్చాయని, దేశభక్తి కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని ఉప్పల్ నియోజకవర్గ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఘనంగా స్వామి వివేకానంద,

# పిజెఆర్ జయంతి వేడుకలు

- ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ
- కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్

**ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్-జనవరి 12:**

మాజీ సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి, స్వామి వివేకానంద జయంతి, ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరిగిన వేడుకలకు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఆదివారం బాలనగర్‌లో పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, మూసాపేట్ ఎమ్మెస్ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన పీజేఆర్ జయంతి వేడుకలకు, మూసాపేట్‌లోని స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి, ఘనంగా నివాళులర్పించిన బండి రమేష్. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం తపించిన విజయం కోసం నిలిచిపేదల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. బాలనగర్ మరియు మూసాపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ .ఎస్.యు.వై నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మరియు కార్యకర్తలు కార్యకర్తలు పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

# వనపర్తిలో ఘనంగా వివేకానంద జయంతి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ, జయంతి వేడుకలను పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద చౌరస్తాలో ఉన్న వివేకానందుడి విగ్రహానికి వివేకానంద కమిటీ ఆధ్వర్యంలో ఒక రోజు ముందు నుంచే స్వామీజీ విగ్రహానికి రంగులు వేసి చౌరస్తా అంతట ఘనంగా అలంకరించారు. ఈ సందర్భంగా వివేకానంద కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గౌరెడ్డి కోటీశ్వర్ రెడ్డి, గట్టుమీది భాను ప్రసాద్ ల సారధ్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేగారెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు శ్రీ బాలయోగి ఉమేష్ నాథ్ మహారాజ్ లు (మధ్యప్రదేశ్) హాజరై వివేకానందుడి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అనంతరం ఆయన జీవిత విశేషాలను గుర్తు చేశారు. నేటి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని దేశాన్ని ప్రగతి పతంలో నడిపే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తైలం శంకర్ ప్రసాద్, చందర్ బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి మాజీ జెడ్పి చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, నాయకులు బి.కృష్ణ బోయిళ్ళ పిచ్చయ్య సబి రెడ్డి వెంకట్ రెడ్డి, పోచా రవీందర్ రెడ్డి పరశురాం, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గంధం నాగరాజు, బోయిళ్ళ రామ్మోహన్, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ మంద జగన్నాథం ఇకలేరు

- పార్టీలకు అతీతంగా నాయకులు, కుల సంఘాల నేతలు సంతాపం వ్యక్తం చేశారు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-జనవరి 12:**

నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం సాయంకాలం తుదిశ్వాస విడిచారు. ఆయనకు గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేక నిమ్స్ హాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంద జగన్నాథం 1951 మే 22వ పాలమూరు జిల్లా ఇటిక్యాలలో జన్మించారు. 1996. 1999. 2004 టిడిపి పార్టీ నుండి, 2009 కాంగ్రెస్ పార్టీ నుండి, 2014 టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయాడు. వరుసగా నాలుగుసార్లు ఎంపీగా కొనసాగిన ఆయన, 2024న బి.ఎస్.పి పార్టీలో చేరారు. ఆయన మరణంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, దళిత సంఘాల నాయకులు, మంద జగన్నాథం కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు.

## అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో

# సామూహిక మహిళలచే దీపోత్సవం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (సదాశివపేట టౌన్)-జనవరి 12:**

మకర సంక్రాంతిని పురస్కరించుకుని సదాశివపేట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పెద్దలు గోనిశంకర్ గురుస్వామి. సుధాకర్ గౌడ్స్ గురుస్వామి. ఓదెల రవి గురు స్వామీల ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం జి.మోహన్రావు బి.ఎన్.శంకర్రావు ఆధ్వర్యంలో. పూజా కార్యక్రమం ద్వారా దీపాలు వెలిగించుకొనిసామూహిక మహిళలచే దీపోత్సవ కార్యక్రమాన్ని ఊరేగిం పుగా అయ్యప్ప స్వామి నామస్మరణతో పురవీధుల మీదగా గాంధీ చౌక్ నుండి అయ్యప్ప మందిరం వరకు చేరుకుంటారు అక్కడ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారం వితరణ చేస్తారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక అయ్యప్ప స్వాములు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరము, మార్కండేయ మందిరం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) జనవరి 12**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పద్మశాలి భవన్ మార్కండేయ మందిరము పద్మశాలి యువజన సంఘం శ్రీ స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక పద్మశాలి భవన్ లో మహా రక్తదాన శిబిరము ఏర్పాటు చేయడము జరిగినది. ప్రపంచ ప్రసిద్ధి యోగి, వేదాంత వివేకానందుని ఆదర్శంగా జహీరాబాద్ మరియు పరిసర ప్రాంతాల వారు స్వచ్ఛందంగా వచ్చి మహారక్తదానా శిబిరంలో పాల్గొనడం జరిగినది. ఇందులో అన్ని కులాల మతాల యువజన సంఘ నాయకులు సహకారము మరువలేనిది. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి కార్యక్రమాల్లో పాల్గొనడం తన వంతు బాధ్యతగా నిర్వహించడం ఒక ప్రాణాన్ని



కాపాడడం సామాజిక బాధ్యతగా ఉంటూ ప్రాణదానా సమానమైన మహా రక్తదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఎల్లప్పుడూ పాల్గొంటూ

కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘము నిర్వాహకులు శ్రీ అంబటి ప్రశాంత్, గడ్డం రాజేష్, నాగారం పరమేశ్వర్, మారెల్లి మధు, పండాల రవి, చింత కార్తీక్, నాముల సునీల్, గాజుల రామకృష్ణ తదితర సభ్యులు అన్ని కులాల, యువజన సంఘ నాయకులు, మహిళలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శప్రాయం

### నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు రామ్మూర్తి

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 12**

స్వామి వివేకానంద జయంతిని మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఆదివారం ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ రామ్మూర్తి మాట్లాడుతూ.. వివేకానందుడిని యువత స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. వివేకానందుడు చికాగో నగరంలో చేసిన ప్రసంగం యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిందన్నారు. మన సంప్రదాయాలు, సంస్కృతి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిపారని, ప్రతి ఒక్కరిలో అద్వితీయమైన శక్తి దాగి ఉం దని ఉన్నత స్థాయికి చేరాలన్న సంకల్పా నికి కృషి, పట్టుదల అత్యంత అవసరమ న్నారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని కృషి పట్టుదల ఉంటే, యువత ఎలాంటి చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మా ర్గంలో పయనిస్తే విజయానికి చేరువలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంబాగ్ అభియాన్ ప్రముఖ్ వెంకన్న, తొర్రూర్ మండల్ సంచి ప్రముఖ్ శ్రీనివాస్, మాతాజీ ముత్తినేని సత్తమ్మ, తెలంగాణ యూత్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి కిరణ్ చారి, చి చిలుసాని మల్లేష్, కేశబోయిన శ్రీనివాస్, బొల్లు గంగూలీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## శరీర ధృవత్వానికి వ్యాయామం ఎంతో తోడ్పాటు

### ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కార్పొరేటర్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ జనవరి 12:**

ఓల్డ్ బోయిన్ పల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సహకారంతో, 119వ డివిజన్ లోని పి.వి ఎన్ క్లేవ్ అసోసియేషన్ ప్రాంగణంలో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం జరిగింది. అసోసియేషన్ సభ్యులు అందరూ ముద్దం నరసింహ యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... డివిజన్ లోని ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ.ఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, పి.వీ ఎన్ క్లెవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైజర్ వేణుగోపాల్, యం. నారాయణ రావు, టి. నారాయణ రావు, అధ్యక్షుడు జగదీష్, ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్, సెక్రటరీ కె.వి కృష్ణ, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, ట్రెజరర్ నైసిల్, కమిటీ సభ్యులు కృష్ణవేణి, మీనీ, పాండే, శైలజ, ఆమని, కాలనీ మహిళలు చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యస్మృతులు.. అనుబంధాలు.. ఎప్పటికీ వీడనివి..!



**-ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు**

**-వేదికైన పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాల**

**పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 12**

ఎక్కడో పుట్టి... ఎక్కడో పెరిగి.. అక్కడ చదువులమ్మ చెట్టు నీడలో చదువుకున్నారు. 20 ఏళ్ల తర్వాత ఎన్నాళ్లకెన్నాళ్లకో అంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు.

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు శ్రీనివాస్, గోవిందరావు, కరుణ , గీత, విజయలక్ష్మి, లక్ష్మయ్య, శశిధర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిన చిలుక మధు చిలుక సంపత్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ల యాకన్న, ముద్దరిబోయిన రాము, ముత్యాల సురేష్ సంపత్,తులసి రాము , రాజు రాయరాపు సంతోష్, వేణు, శ్యామ్, రాజు, సంపత్, రవి,సతీష్, మురళి, ఐలయ్య,పెద్ది సునీత, స్వప్న, రమ, శిరీష, కళావతి, హేమ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడునీ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

### బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 12:**



విదేశాల్లో హిందూ మత ప్రాశస్త్యం కోసం కృషిచేసిన తత్వవేత్త, వివేకానంద ఆశయాలు చిరస్మరణీయమని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి పంప్ హౌస్ సమీపంలో స్వామి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జంపన ప్రతాప్ తో పాటు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... వివేకానందుడు గొప్ప తాత్వికుడని అని ఆయన చేసిన బోధనలు ప్రసంగాలు అన్నిమతాల్లో ఏకత్వాన్ని సూచిస్తాయని అన్నారు. రామకృష్ణ మఠాన్ని ఏర్పాటు చేసి, భారత యువతకు దిశ నిర్దేశం చేసాడని తెలిపారు. వివేకానంద జయంతిని పురష్కరించుకొని హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా వృద్ధులకు బ్లాంకెట్లు వితరణ చేయగా, వీ.అర్ హాస్పిటల్ ఎం.డి నందకిషోర్ యువతకు టీషర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్ రెడ్డి, సంక్షేమ సంఘం నాయకులు మద్ది భాస్కర్ రెడ్డి, శశిరాజ్ యాదవ్, దయానంద్ యాదవ్, ముత్యాలు, రాజు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా.. తిప్పిరి రాజబాబు

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

నాచారం డివిజన్ కు చెందిన తిప్పిరి రాజబాబు ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తిప్పిరి రాజబాబు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నా నియమకానికి సహకరించిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ గంధం నాగేశ్వరరావు, చీఫ్ అడ్వైజర్ కందుల లక్ష్మీనారాయణ పటేల్, బానురు సత్యనారాయణ, ఉగాది సత్యనారాయణ, పెంటవాలి వెంకన్న,



గ్రేటర్ అధ్యక్షుడు మహేందర్ పటేల్, కనుకుంట్ల విజయ్ కుమార్, దుబ్బాక నవీన్, వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలపై అవగాహన కల్పించాలి

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: రాష్ట్రస్థాయి చెస్ పోటీలు, ఫుట్ బాల్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి యువజన క్రీడోత్సవాల సందర్భంగా, చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన చెస్ రాష్ట్రస్థాయి పోటీలను, ఫుట్ బాల్ పోటీలను ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడల్లోనూ తర్ఫీదు ఇవ్వాలని క్రీడల వలన దేహదారుఢ్యం సమకూరడంతో పాటు మానసికోలాసం లభిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి నియోజకవర్గ మండల స్థాయిలలోనూ క్రీడా మైదానాలను అందుకు కావలసిన సామాగ్రిని పూర్తిస్థాయిలో అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన



క్రీడాకారులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మహేష్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, బి. వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ విభూతి నారాయణ నక్క రాములు, సుమిత్ర యాదగిరి మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 12

బ్రాహ్మణుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయమూరి సుధాకర్ అన్నారు. బ్రాహ్మణ అఫీషియల్, ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆవిష్కరించారు. బ్రాహ్మణ సంఘ ప్రతినిధులతో కలిసి సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బ్రాహ్మణ విద్యార్థుల విదేశీ విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం ఓవర్సీస్ నిధులు విడుదల చేయడం గర్వకారణమని తెలిపారు. బ్రాహ్మణ పరిషత్ ను బలోపేతం చేసి, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అర్చకులకు వేతనాలు అందించడం ఆహ్వానించదగిందన్నారు. పేద బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాల అమలు చేయాలని కోరారు. రాజకీయ పదవుల్లోనూ బ్రాహ్మణులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలన్నారు. బ్రాహ్మణులకు విదేశీ విద్యా నిధులు విడుదల చేయడం, సంక్షేమానికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, ప్రతినిధులు ఓలేటి వెంకటాచార్యులు, మోహన్, రాము, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# దేశభక్తికి నిలువెత్తు రూపం... స్వామి వివేకానంద

నేటి ఫోకస్ న్యూస్, నాచారం: యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశభక్తికి నిలువెత్తు రూపం స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా నాచారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా నాయకులు రవి నాయక్, మల్లెల నర్సింగ్ రావు, రాగిరి మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఉప్పల్ మహిళా కన్వీనర్ అనిత పద్మా రెడ్డి, డివిజన్ నాయకులు రవికాంత్, నవీన్, అభిషేక్ గౌడ్, రాఘవేంద్ర రెడ్డి, వరలక్ష్మి, నిత్య, ఉదయ్ కిరణ్, వెంకటేష్ గౌడ్, అమర్, భాస్కర్, వెంకటేశ్వర్లు, శేఖర్, రమేష్, సురేందర్, శ్రీ మూర్తి, కృష్ణ, ప్రవీణ్, విష్ణు, నారాయణరెడ్డి, నవీన్, రాజు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 12

యువశక్తి మార్గదర్శి స్వామి వివేకానంద ను యువత ఆదర్శంగా తీసుకోవాలని నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్రం వరంగల్ యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు స్వామి వివేకానంద జన్మదిన వేడుకలను తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో ఆదివారం నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సూపరింటెంట్ బానోతు దేవిలాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృత పోటీలను నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క ప్రతిభను కనబరిచారు. వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పి.సాయి కార్తీక్, ద్వితీయ బహుమతి లూనావత్ త్రిష, తృతీయ బహుమతి సిహెచ్ రేవంత్ కుమార్, వకృత పోటీలో మొదటి బహుమతి విశాల్,ద్వితీయ బహుమతి వైష్ణవి గెలుపొందారు. గెలిచిన విద్యార్థులకు బహుమతులను సూపరింటెంట్



బానోత్ దేవిలాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్న సరే మనం మనలాగా ఉండటమే అసలైన ధైర్యం,యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి అని వారు కొనియాడారు. ఉక్కు కండరాలు ఇనుప ఖనిజాలు కలిగిన యువతనే తయారుచేయాలని స్వామి వివేకానంద కలలు కన్న కలలను సాకారం చేస్తూ నేటి యువత వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్ నాయక్,వందేమాతరం ఫౌండేషన్ అధ్యాపక బృందం శ్రీనివాసులు, రామకృష్ణ, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) జనవరి 12



స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబి వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ గ్రాడ్యుయేషన్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ శ్రీ సి అంజి రెడ్డి బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద నేటి తరానికి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయమని యువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు భారతదేశం ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. యువతలో ఆధ్యాత్మిక మరియు జాతీయ వాదానికి మేల్కొల్పిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు అనంతరం సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు రాజశేఖర్ రెడ్డి వెంకట నరసింహారెడ్డి పోచారం రాములు డాక్టర్ రాజు గౌడ్ బిజెపి సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ ఎల్లన్న మీనా గౌడ్ పుల్లంగారి సురేందర్ అశ్వంత్ శ్రీకాంత్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అజయ్ తులసి ప్రకాష్ రెడ్డి సాయి రెడ్డి అభినవ్ ఆనంద్ చంద్రశేఖర్ ఆదిత్య సతీష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తినేని సోమేశ్వరరావుకు ఘన స్వాగతం

**అమెరికా పర్యటన విజయవంతం**

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 12

అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి,సీనియర్ నేత ముత్తినేని సోమేశ్వర్ రావు కు ఆదివారం తొర్రూరు పట్టణంలో ఘనస్వాగతం లభించింది. హైదరాబాదులోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ముత్తినేని నేరుగా తొర్రూరుకు చేరుకున్నారు. పట్టణంలో సిద్ధార్థ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం,పార్టీ శ్రేణులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు. సిద్ధార్థ హై స్కూల్ కు చేరుకున్న ముత్తినేని ని పూలమాల,శాలువా తో ఘనంగా సత్కరించారు. రాజకీయ,సామాజిక సేవా కార్యక్రమాలు,విద్యార్థుల సంక్షేమంలో నిత్యం బిజీగా ఉండే ముత్తినేని విశ్రాంతి నిమిత్తం అమెరికాలో ఉండే కుటుంబ సభ్యులతో కలిసి సేదదీరెందుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ముత్తినేని సోమేశ్వర రావు మాట్లాడుతూ.... అమెరికా పర్యటన



విజయవంతంగా ముగిసిందని, అక్కడికి వెళ్లి ఆ దేశ పరిస్థితులను క్షుణ్ణంగా అర్థం చేసుకున్నానని తెలిపారు. విదేశాలకు వెళ్లడం వల్ల ఎంతో నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సొంత ప్రాంతానికి చేరుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.